19వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
బుధవారం 12 ఫిబ్రవరి 2025 పేజీలు : 8

## పాఠశాలలు మరియు హాస్టల్లో సందర్శించిన ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి , ఫిబ్రవరి 11 :** మెటపల్లి పట్టణంలోని ఆరపేట శివారులో గల సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాల..ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాల మరియు మోడల్ స్కూల్ ని కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను సందర్శించి పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న విద్యార్థులతో మాట్లాడిన కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్..ఈ సందర్భంగా ఎలాంటి ఒత్తిడి లేకుండా చదివి మంచి మార్కులు సాధించాలని విద్యార్థులను కోరారు.సరైన భోజనం అందిస్తున్నారా. హాస్టల్ లో పరిస్థితి బాగా ఉందా అని అడిగి... ఎటువంటి సమస్య వచ్చిన నాకు తెలుపాలని కోరారు.మీ పరీక్షా ఫలితాలకోసం తల్లిదండ్రులు వేచి చూస్తున్నారని, వారు గర్వపడేలా ఫలితం రావాలని ఆకాంక్షించారు.

## నైపుణ్య శిక్షణలో బహ్రెయిన్‌కు సహకరిస్తాం : మంత్రి శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 11 :** స్కిల్స్ యూనివర్సిటీ, అంకుర సంస్థల ఆవిష్కరణ కేంద్రంగా ఉన్న టి హబ్, టి వర్క్స్ లాంటి సంస్థలను బహ్రెయిన్ లో ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వపరంగా సంపూర్ణ సహకారం అందిస్తామని రాష్ట్ర ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు భారత్ లో ఆదేశ రాయబారికి హామీ ఇచ్చారు. మంగళవారం నాడు సచివాలయంలో తనను కలిసిన బహ్రెయిన్ రాయబారి అబ్దుల్ రహమాన్ అల్ గావుద్, బహ్రెయిన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు చేసిన వినతికి శ్రీధర్ బాబు స్పందించారు. ఈ సందర్భంగా తనను బహ్రెయిన్ పర్యటనకు రావాల్సిందిగా రాయబారి కోరడం పట్ల శ్రీధర్ బాబు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణా ప్రభుత్వం సహకరిస్తే ఆ రెండు సంస్థలలాంటివి తమ దేశంలో కూడా ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు బహ్రెయిన్ ప్రతినిధి బృందం మంత్రిని కోరింది. తాము ఏర్పాటు చేసిన స్కిల్స్ యూనివర్సిటీని పరిశ్రమలే నిర్వహించి తమకు అవసరమైన నైపుణ్యంలో యువతకు శిక్షణ ఇస్తాయని శ్రీధర్ బాబు వారికి తెలిపారు.విద్యా సంస్థల కు, పరశ్రమలకు మధ్య స్కిల్స్ యూని వర్సిటీ వారధిగా పని చేస్తుందని శ్రీధర్ బాబు వెల్లడించారు. 'రాష్ట్రంలో

2లో

## కాంగ్రెస్‌తోనే పట్టభద్రుల సమస్యలు పరిష్కారం

- ◆విద్యాసంస్థల అధిపతిగా నరేందర్ రెడ్డి ఎదిగిన తీరు యువతకు ఆదర్శం
- ◆మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి




**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 11 :** త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని జ్యోతిష్మతి ఇంజినీరింగ్ కళాశాలలో బోధనా, బోధనేతర సిబ్బందితో నిర్వహించిన సమాశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల కరీంనగర్, ఆదిలాబాద్ , నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల ఎమ్మల్సీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం పట్టభద్రులంతా కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు.పట్టభద్రుల సమస్యలపై పరిపూర్ణ అవగాహన కలిగిన నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీగా వారి సమస్యలు పరిష్కరిస్తారనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. పట్టభద్రుల సమస్యలు పరిష్కరించడం ఒక్క కాంగ్రెస్ తోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో విద్యారంగాన్ని భ్రష్టుపట్టించిందని, ఉపాధ్యాయ నియామకాలు చేపట్టక నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదికే 56 వేల ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపిందని పేర్కొన్నారు. విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలే కాకుండా పట్టభద్రుల సమస్యలు తెలిసిన నరేందర్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన అసవరం మనందరిపై ఉందన్నారు. ఒక అధ్యాపకునిగా జీవితాన్ని ప్రారంభించిన నరేందర్ రెడ్డి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధిపతిగా ఎదిగిన తీరు యువతకు ఆదర్శమని కవ్వంపల్లి సత్యనారాయణ కొనియాడారు.

**నిరుద్యోగులకు అండగా ఉండేందుకే రాజకీయాల్లోకి: నరేందర్ రెడ్డి**

పట్టభద్రుల సమస్యల పరిష్కారం తో పాటు.. నిరుద్యోగులకు అండగా ఉండేందుకు రాజకీయాల్లోకి వస్తున్నట్టు వారి

2లో

## నేరెళ్లలోనే జవహర్ నవోదయ విద్యాలయాన్ని నెలకొల్పాలి

- ◆ఢిల్లీలో కేంద్ర విద్యాశాఖ మంత్రిని కలిసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, అడ్లూరి, ఎంపీ వంశీ కృష్ణ



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 11 :** కేంద్ర ప్రభుత్వం జవహర్ నవోదయ విద్యాలయాల స్థాపనలో భాగంగా జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం నేరెళ్ల లో నవోదయ విద్యాలయాన్ని ఏర్పాటుచేయడానికి అనుమతి మంజూరు చేయగా దానికి కావ లసిననిబంధనలకులోబడిఅన్ని విధివిదానాలు పూర్తిచేయడం జరిగిందని, కాని ఇట్టి విద్యాల యాన్ని ఇక్కడినుండి వేరే చోటికి తరలించే ప్రయత్నాలు జరుగు తున్నట్లు వార్తలు రావడంతో మంగళవారం ధర్మపురిఎమ్మెల్యే ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ లు ఢిల్లీలో కేంద్ర విద్యాశాఖమంత్రి ధర్మేంద్రప్రధాన్ ను కలిసి నెరెల్లలోనే ఇట్టి నవోద య విద్యాలయాన్ని కేంద్ర ప్రభు త్వం ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకా రం నెలకొల్పాలని కోరుతు విన తి పత్రం అందజేశారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలోని జగిత్యాల జిల్లా ధర్మపురిలో జవహర్ నవోదయ విద్యాలయ స్థాపనలో భాగంగా నవోదయ విద్యాలయ సమితి నిబంధనల ప్రకారం అన్ని విధి విధానాలను

2లో

## అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ కాంగ్రెస్ పార్టీ

- ◆జగిత్యాలను అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చా
- ◆ప్రతిపక్షాలు కేవలం విమర్శలకు పరిమితం కావద్దు
- ◆పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 11 :** అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ కాంగ్రెస్ పార్టీ అని, జగిత్యాలను అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా మార్చానని, ప్రతిపక్షాలు కేవలం విమర్శలకు పరిమితం కావద్దని పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పదేళ్లలో బిఆర్ఎస్ పార్టీ కేవలం కాలయాపన చేసిందని, అధికారంలోకి వచ్చిన నాటి నుండి కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం,అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలతో పాటు ప్రజలకు కొత్త పథకాలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. గతంలో అమలు చేస్తున్న పథకాలతో పాటు మహిళలకు ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్లకు వరకు ఉచిత విద్యుత్, రూ.500ల కీ గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10లక్షలకు పెంచామని, రూ.21వేల కోట్లతో రైతు రుణమాఫీ చేశామన్నారు. ఈ సీజన్లో రైతులకు

2లో

## గుల్లకోట ప్రాథమిక పాఠశాలకు బీరువా బహుకరణ



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 11 :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు 14 వేల విలువచేసే బీరువాను డా, తొడుపునూరి చంద్రశేఖర్ మంగళవారం బహుకరించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందుపట్ల రాజిరెడ్డి తెలిపారు. గుల్లకోట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల క్రమశిక్షణ,ప్రధానోపాధ్యాయులు,చందుపట్ల రాజిరెడ్డి ఉపాధ్యాయులు అంకిత బావం తో పనిచేయడం మూలంగా రాష్ట్రం లో ఉత్తమ పాఠశాలగా నిలిచిందని, సోషల్ మీడియా లో పాఠశాల లో జరుగుతున్న అనేక కార్యక్రమాలు చూసి తమ వంతు పాఠశాలకు సహకారం అందించాలన్న ఉద్దేశంతో మా కూతురు శ్రీ మయూఖ పేరున సేవాకార్యక్రమాన్ని చేయదలచి బీరువా బహుకరించడం జరిగిం దని డా, చంద్రశేఖర్ వారి మామ నరేష్ తెలిపారు.ఈకార్యక్రమం లోఉపాధ్యాయులునరేష్ కుమా ర్,కృష్ణా రెడ్డి, పాఠశాల మాజీ ఛైర్పర్సన్ శిరీష పాల్గొన్నారు.


## చెగ్యాంలో విద్యార్థులకు ఎన్‌డిఆర్‌ఎఫ్ అవగాహన



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 11 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం చెగ్యాం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు మంగళవారం ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ప్రమాదాలు, వరదలు సంభవించిన సమయాల్లో రక్షణకు సంబంధిం చి తీసుకోవలసిన విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రమాదాలు ఏర్పడినప్పు డు తమను తాము రక్షించుకోవ డం తో పాటుఇతరులనురక్షించే పలు అంశాలను విద్యార్థుల ముందు ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శేఖర్,ఆర్ ఐ రాజేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యా ర్థులు పాల్గొన్నారు.

## అర్చకులు శ్రీ రంగరాజాన్‌తో మాట్లాడిన సి ఎం రేవంత్ రెడ్డి

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట పిబ్రవరి 11 :** చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకులు శ్రీ రంగరాజన్ అచార్యులు పై జరిగిన దాడి గురించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఫోన్ చేసి తెలుసుకొని విచారం వ్యక్తం చేశారు.



**శ్రీ రంగరాజన్ :** నమస్తే సార్

**ముఖ్య మంత్రి :** నమాస్కారం అయ్యాగారు భాగున్నారాజి

**శ్రీ రంగరాజన్,:** క్షేమంగా ఉన్నాము మీరంతా క్షేమంగా ఉండాలి

**ముఖ్య మంత్రి :** ఇంత జరుగుతే ఒక మాట కూడా చెప్పంపకపోతిరీ

**శ్రీ రంగరాజన్ :** చెప్పక పోవడం ఏంటి సార్ మీరు ఉన్నారు రక్షిస్తున్నారు పోలీస్ వ్యవస్థ బ్రహ్మాండంగా పనిచేస్తుంది.మాకు ఏమైంది అంటే షాకింగ్ థింకింగ్ సార్.స్వయం సెన్స్సెస్ కు రావడానికే చాలా సేపు పట్టింది సార్ మై షెటిల్ సార్ పోలీసులు ఎక్సలెంట్ సార్

**ముఖ్య మంత్రి :** పోలీస్ డిపార్ట్మెంటుకు చెప్పడం జరిగింది మీరు బాగా ఉండాలి కా స్థానిక ఎమ్మెల్యేకు చెప్పడం జరిగింది ఈ సమస్యలున్న పరిష్కరిస్తారు మీరు క్షేమంగా ఉండాలి

**శ్రీ రంగరాజన్,:** థాంక్యూ సార్ ఫోన్ లో చిలుకూరు ప్రధాన అర్చకులు రంగరాజన్ ను సీఎం రేవంత్ రెడ్డి పరమశించారు.

ఇలాంటి దాడులను సహించేది లేదు.దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు

# నైపుణ్య శిక్షణలో బహ్రెయిన్‌కు సహకరిస్తాం : మంత్రి శ్రీధర్ బాబు

**మొదటి పేజీ తరువాయి...** ఏటా 2 లక్షల మందికి పైగా ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు, లక్ష మంది వరకుసాధారణ గ్రాడ్యుయేట్లు చదువులు పూర్తి చేసుకుంటున్నారు. వీరందరు తమకు ఇష్టమైన రంగంలో శిక్షణ పొంది ఉపాధి అవకాశాలు పొందేలా స్కిల్స్ యూనివర్సిటీ సహకరిస్తుంది. ఈ తరహా ప్రయోగం దేశంలో మరే రాష్ట్రంలో జరగలేదు. సిఎం రేవంత్ రెడ్డి చొరవతో స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసాం. సింగపూర్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటిఇ) తో విద్యార్థుల మార్పిడి, బోధనాంశాలను ఇక్కడ ప్రవేశపెట్టడంపై ఒప్పందాలు చేసుకున్నాం'. స్కిల్స్ వర్సిటీలో 33 రంగాలకు సంబంధించిన శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని శ్రీధర్ బాబు వెల్లడించారు.విద్య, ఆరోగ్య రంగాలపై తెలంగాణా ప్రభుత్వం భారీగా నిధులు ఖర్చు చేస్తోందని ఆయన తెలిపారు. బహ్రెయిన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఈ రంగాల్లో ఉన్న అవకాశాలపై పెట్టుబడులతో ముందుకు రావాలని ఆహ్వానించారు. ఫుడ్ ప్రాసెసింగ్ లో కూడా అపార అవకాశాలున్నాయని తెలిపారు. హైదరాబాద్ నైపుణ్యం ఉన్న ప్రతిభావంతుల కేంద్రమని శ్రీధర్ బాబు వివరించారు. ఇక్కడ మౌలిక సదుపాయాలకు కొదవలేదని ఆయన అన్నారు.' ప్రపంచ దేశాలకు సరఫరా అవుతున్న వ్యాక్సిన్లలో 40 శాతం హైదరాబాద్ లో తయారవుతున్నాయి. దేశంలో 33 శాతం జనరిక్ ఔషధాలు ఇక్కడే ఉత్పత్తి అవుతున్నాయి. ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో ప్రయివేట్ రంగానికి అవకాశం కల్పించడం, ఇక్కడ రక్షణ రంగ పరిశోధన సంస్థలు ఉండటం కూడా కలిసి వచ్చిందని వెల్లడించారు. కృత్రిమ మేథలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో ఉంచేందుకు ప్రత్యేకంగా 200 ఎకరాల్లో ఏఐ సిటీని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. టి హబ్, టి వర్క్స్ సిఇఓలు, స్కిల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ తో వర్చువల్ కాన్ఫరెన్స్ కు ఏర్పాటు చేయిస్తానని బహ్రెయిన్ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. సమావేశంలో బహ్రెయిన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షుడు మహ్మద్ అల్ కూహెజి, టిజిఐఐసి సిఇఓ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# నేరెళ్లలోనే జవహర్ నవోదయ విద్యాలయాన్ని నెలకొల్పాలి

**మొదటి పేజీ తరువాయి...**పూర్తి చేయడం జరిగిందని,రాష్ట్ర స్థాయిలో అధికారులకు అనేక అభ్యర్థ నలు సమర్పించి,మార్గదర్శకాల ప్రకారం ధర్మపురి లోని నేరేళ్ల గ్రామం వద్ద 30ఎకరాలప్రభుత్వ భూమిని,రోడ్డుకనెక్టివిటీనిగుర్తిం చి ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపడం జరిగిందని,తెలంగాణ ప్రభుత్వం ధర్మపురికి చెందిన నేరెళ్లతో పాటు 18 జవహర్ నవోదయ విద్యాలయల ఏర్పాటుకు ప్రతిపాదనలను కేంద్రానికి పంపడం జరిగిందని,ఎన్ వి ఎస్ నోటిఫికేషన్ తేదీ 10.01.2025 ప్రకారం,ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సి సి ఈ ఎ) నేరెళ్ల తోసహ తెలంగాణలోని 7 జిల్లాల్లో నవోదయ విద్యాలయా లను ఏర్పాటు చేయడానికి ఆమోదించడం జరిగింది. 2025 విద్యా సంవత్సరంలో పాఠశాల కార్యకలాపాలు ప్రారంభించాల నే లక్షంతో జగిత్యాల జిల్లా కలెక్టర్ నవోదయ విద్యా సమితి నిబంధనల ప్రకారం తాత్కాలిక ఏర్పాట్లు పూర్తి చేశారని పై విష యాలుదృష్టిలోపెట్టుకొనిరాష్ట్రం లోని జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం నేరెళ్లలోనే జవహర్ నవోదయ విద్యాలయాన్ని సకా లంలో పూర్తయ్యేలా చూడాలని కేంద్రమంత్రినికోరగాసానుకూలం గా స్పందించినట్లు ప్రభుత్వ విప్ అడ్లూరి తెలిపారు.

# అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ కాంగ్రెస్ పార్టీ

**మొదటి పేజీ తరువాయి...**రైతు భరోసా ద్వారా ఎకరానికి రూ.6వేల పెట్టుబడి సాయం అందిస్తామని, కేవలం సాగుకు యోగ్యమైన భూములకు మాత్రమే రైతుభరోసా అందిస్తామని, రానున్న రోజుల్లో రైతు కూలీలను ఆదుకునేలా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా ఏడాదికి రూ.12వేల సాయం అందిస్తామన్నారు. రాష్ట్రంలో కొందరికి రైతురుణమాఫీ జరగలేదని, ప్రతిపక్ష నాయకులు మాట్లాడే సమయంలో వాస్తవాలను తెలుసుకోని మాట్లాడాలని, గతంలో బిఆర్ఎస్ పార్టీ చేసిన రైతురుణమాఫీ కేవలం వడ్డీమాఫీగా మారిందని, నేడు పీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులను రుణవిముక్తులను చేయడానికి రూ.21 వేల కోట్లతో రుణమాఫీ చేశామని, రైతు రుణామాఫీ కాని వారికి త్వరలోనే రుణమాఫీ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రతిపక్షాలు తాము అభివృద్ధి చేశామని మాట్లాడటం ఆశ్చర్యంగా ఉందని, జగిత్యాలకు మెడికల్ కాలేజి విధానపరమైన నిర్ణయంలో వచ్చిందని, 4520 డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నారని, 2009 09లో ఉమ్మడి రాష్ట్రంలోనే కేవలం జగిత్యాలలో 4వేల ఇండ్ల నిర్మాణానికి తాను నాంది పలికానని గుర్తు చేశారు. నాడు ఉమ్మడి రాష్ట్రంలో జగిత్యాలను ఆదర్శ నియోజకవర్గం తీర్చిదిద్దానని, జగిత్యాల నియోజకవర్గానికి ప్రత్యేకంగా జెఎన్టీయూ. న్యాక్ సెంటర్, అగ్రికల్చర్ కాలేజీ, మహిళ డిగ్రీ కళాశాలను మంజూరు చేయించానని, అన్ని అనుబంధ గ్రామాలకు బిటి రోడ్లు వేయించానని గుర్తు చేశారు. గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం కాలయాపన చేసిందని, రోళ్లవాగు ప్రాజెక్టును మరో కాళేశ్వరంగా మార్చారని, బోర్నపెల్లి వంతెనను నిర్మించాలని తాను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రతిరోజు తాగునీరు సరఫరా అయ్యేలాజగిత్యాలను అభివృద్ధి చేశానని, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రూ.200లకే నల్లా కనెక్షన్లు ఇచ్చామని, జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలో చిరువ్యాపారులకు లబ్ది చేకూరేలా తైబజార్ పన్నును రద్దు చేశామన్నారు. 1994లో యావరోడ్డును 40 ఫీట్ల నుండి 60 ఫీట్లకు పెంచామని, పట్టణంలో రద్దీ తగ్గేలా అంతర్గ బైపాస్ రోడ్డును చేశామని గుర్తు చేశారు. 2017లో కాంగ్రెస్ మున్సిపల్ పాలకవర్గం. యావర్ రోడ్డును 100 ఫీట్లకు పెంచాలని తీర్మాణం చేసి పంపితే స్పందించలేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రేషన్కార్డులు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హతకు అనుగుణంగా ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు జారీ చేస్తామన్నారు. ప్రతిపక్ష నాయకులు కేవలం విమర్శలకు పరిమితం కాకుండా ప్రజల సంక్షేమం, అభివృద్ధి సలహాలు, సూచనలు అందించాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు బండ శంకర్, గాజుల రాజేందర్, కల్లెపెల్లి దుర్గయ్య, రాధాకిషన్, భీరం రాజేష్, ముఖేష్ ఖన్నా, పిప్పరి అనిత, కాలేరు నాగేంద్ర, అతావుల్లా తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే పట్టభద్రుల సమస్యలు పరిష్కారం

**మొదటి పేజీ తరువాయి...** సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధిగా పోరాడుతానని, నిరుద్యోగ పట్టభద్రులకు సేవ చేసే అవకాశం తనకు కల్పించాలని కరీంనగర్, ఆదిలాబాద్ , నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో పట్టభద్రులకు న్యాయం చేస్తామని గొప్పలు చెప్పిన కేసీఆర్ పదేళ్ల




పాలనలో తీరని అన్యాయం తలపెట్టారని ఆయన విమర్శించారు.బీఆర్ఎస్ పాలనలో విద్యారంగం నిర్వీర్యం అయిందని ఆయన ఆరోపించారు. ఎన్నికల్లో గెలిపిస్తే నిరుద్యోగుల సమస్యల పరిష్కారం, ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస రావు, సిరిగినేని కొండల్ రావు, కొత్త తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద కార్యక్రమం స్వచ్ఛభారత్

## -మిచ్చమ్మ ఫౌండేషన్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ





**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి ,ఫిబ్రవరి 11 :** ఇబ్రహీంపట్నం ప్రపంచంలోనే అతిపెద్ద కార్యక్రమం స్వచ్ఛభారత్ మిచ్చమ్మ ఫౌండేషన్ లో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు కోట శివకుమార్ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన స్వచ్ఛభారత్ కార్యక్రమం ప్రపంచంలోనే అతిపెద్ద కార్యక్రమమని ఇందులో సుమారు 140 కోట్ల మంది ప్రజలు భాగస్వాములవుతున్నారని జగిత్యాల జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు కోట శివకుమార్ అన్నారు."స్వచ్ఛతాహి సేవ" కార్యక్రమంలో భాగంగా జిల్లా సంక్షేమ శాఖ,జిల్లా బాలల సంరక్షణ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మిచ్చమ్మ ఫౌండేషన్ అవాసంలోని విద్యార్థులకు ఆరోగ్య కిట్లను, డస్ట్ బిన్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు కోట శివకుమార్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్య మని, పరిసరాల పరిశుభ్రత తో పాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా ముఖ్యమని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే సమాజం కూడా పరిశుభ్రంగా ఉంటుందని తద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం జరుగుతుందన్నారు. మనం అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు ఆరోగ్యం అత్యంత ప్రధానమని,మనం ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించడం ఒక్కటే మార్గమన్నారు. ఆవాస విద్యార్థులు ఆరోగ్య పరిరక్షణతో పాటు మంచి ఆలోచన విధానంతో ముందుకు వెళ్తూ అనుకున్న లక్ష్యాలను సాధించి రేపటి తరానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా ఐదు వస్తువులతో కూడిన ఆరోగ్య కిట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాలల సంరక్షణ అధికారి కందుకూరి కరుణశ్రీ , సోషల్ వర్కర్ గోనేపల్లి గంగాధర్ మిచ్చమ్మ ఫౌండేషన్ ఇంచార్జీ ముత్తినేని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోళ్లు నిలిపివేయడంతో రైతులధర్నా





**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 11 :** జగిత్యాల జిల్లా ఉమ్మడి వెల్గటూర్ మండలం కొత్తపేట జీన్నింగ్ మిల్లులో సి సి ఐ పత్తి కొనుగోళ్లను నిలిపివేయడంతో మంగళవారం పత్తి రైతులు రాష్ట్ర రహదారిపై పత్తిలారీల నుంచి రాస్తారోకో ధర్నా చేసి ఆందోళనకుదిగారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన పత్తి లోడు బండ్లు కొనుగోళ్లు నిలిపి వేయడంతో రెండు రోజులుగా ఇబ్బందులు పడుతున్నామని, ఎప్పుడు కొనుగోలు చేస్తారో చెప్పడం లేదని రైతులు వాపో యారు. వెంటనే పత్తి కొనుగోలు చేయాలనిరోడ్డుపై బైటయించి ధర్నా చేయడంతో రహదారి పై రాకపోకలు నిలిచిపోయాయి. వెల్గటూర్ ఎస్ ఐ ఉమాసాగర్ సంఘటన స్థలానికి వెళ్లి రైతుల కు నచ్చ జెప్పిధర్నా విరమింప జేసి రహదారిపై రాకపోకలను పునరుద్ధరించారు. ఇదిలాఉంటే గత రెండు రోజులుగా కొత్తపేట శాతవాహన జిన్నింగ్ మిల్లులో ఆధార్ పోర్టల్ లో సాంకేతిక సమస్య తలెత్తడం మూలంగా పత్తి కొనుగోళ్ళు నిలిచిపోయిన ట్లు సమస్య క్లియర్ కాగానే పత్తి కొనుగోళ్ళు యదావిధిగా కొనసా గుతాయని పత్తి రైతులు సహక రించాలనివెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి ప్రకటించడం కోసమెరుపు.

## ప్రభుత్వ కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే



**చురకలు విలేకరి, కోరుట్ల, ఫిబ్రవరి 11 :** కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్.కల్వకుంట్ల సంజయ్ కోరుట్ల పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ప్రోత్సాహక మాట్లాడారు.విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని, కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని, ఉపాధ్యాయుల కృషికి తగ్గ ఫలితాలు సాధించాలని సూచించారు. అలాగే, పరీక్షల సమయంలో ఆత్మవిశ్వాసం, సమయపాలన, క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని గుర్తుచేశారు. విద్యార్థులు మెరుగైన భవిష్యత్తును నిర్మించేందుకు తమ పూర్తి శక్తిని ఉపయోగించుకోవాలని, మంచి ర్యాంకులు సాధించి కుటుంబం, ఉపాధ్యాయులు, పాఠశాలకు గౌరవం తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గౌస్ ఉర్ రహమాన్, కళాశాల లెక్చరర్, కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన నియామకం

**చురకలు విలేకరి, బీర్ పూర్, ఫిబ్రవరి 11 :** బీర్ పూర్ మండల కేంద్రానికి చెందిన మామిడి పెల్లి ధనుంజయ్ ను ఉద్యమకారుల జిల్లా కో కన్వీనర్ గా నియమిస్తూ మంగళవారం రాష్ట్ర అధ్యక్షుడు దాసర్ల శ్రీశైలం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ధనుంజయ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు గర్షకుర్తి రమేష్, జిల్లా కన్వీనర్ చింత గంగాధర్, బీర్ పూర్ మండల అధ్యక్షుడు జక్కుల చంద్రయ్య,ప్రధాన కార్యదర్శి సల్ల లక్ష్మన్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## జేఈఈ మెయిన్స్ 2025 సెక్షన్ వన్ రిజల్ట్‌లో ఆల్ఫోర్స్ విద్యార్థుల ప్రభంజనం



**చురకలు విలేఖరి,జగిత్యాల, ఫిబ్రవరి, 11 :** మంగళవారం విడుదలైన జేఈ మెయిన్స్ 2025 సెక్షన్ 1 రిజల్ట్ లో జగిత్యాల ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలకు చెందిన ఇనుగుర్తి అంకిత్ సాయి 99.81 పర్సంటేల్ తో జగిత్యాల జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచాడు, అలాగే ఆడెపు మధు 95.02 పర్సెంటైల్, గట్టు సాకేత్ 94.2 పర్సంటైల్ మరియు పట్నం వర్షిత్ 93.0 పర్సంటైల్ తో ఉత్తమ ప్రతిభ కనబరిచారు ఈ సందర్భంగా విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారు శుభాకాంక్షలు తెలియజేశారు, మరియు కళాశాల సిబ్బందిని అభినందించారు



## క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే



**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 11 :** ఇటీవలే సిరిసిల్ల జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే, కుంగ్ ఫూ పోటీల్లో జగిత్యాల పట్టణానికి చెందిన ఓలై స్కూల్, ఫోర్ట్ హైస్కూల్, న్యూ హైస్కూళ్ల క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబర్చి స్వర్ణ, రజత పతకాలు సాధించారు. మంగళవారం పతకాలు సాధించిన క్రీడాకారులను జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అభినందించి శు భాకాంక్షలు తెలిపారు. అలాగే ఇటీవలే హైద్రాబాద్లో నిర్వహించిన నేషనల్ ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో తెలంగాణ మైనార్టీ జూనియర్ కళాశాల విద్యార్థులు స్వర్ణ, రజత పతకాలు సాధించగా వారిని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మహేందర్, నాయకులు ఆరుముళ్ల పవన్, భరత్, మైమునా తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఫిబ్రవరి 11 :** పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ అన్నారు. మంగళవారం పట్టణంలోని పలు వార్డుల్లో జరిగిన పారిశు ద్ధ్య పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలందరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురికి కాలువల్లో చెత్తను వేయవద్దని, మున్సిపల్ వాహనాలకు తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించాలని సూచించారు. ప్లాస్టిక్ కవర్లను వినియోగించవద్దని, దుకాణ యజమానులు ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే జరిమానాలు విధిస్తామన్నారు. పారిశుద్ధ్య సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ముజీబ్, నరేష్, నిజాం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఒత్తిడి లేకుండా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

### -కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఫిబ్రవరి 11 :** విద్యార్థులు ఒత్తిడి లేకుండా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మంగళవారం మెట్ పల్లి పట్టణంలోని ఆరపేట శివారులో గల సాంఘిక సంక్షేమ హస్టల్ను ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడి లేకుండా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఉత్తమ ఫలితాల కోసం వేచి చూస్తున్నారని, వారు గర్వపడేలా ఫలితాలు రాబట్టాలని ఆకాంక్షించారు. సరైన భోజనం అందిస్తున్నారా అని, హాస్టల్లో వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకరావాలని సూచించారు.

# స్వేచ్ఛగా ... ఎదగనిద్దాం...!




**చురకలు విలేకరి, రాయికల్, ఫిబ్రవరి 11 :** గతంతో పోలిస్తే తల్లిదండ్రుల్లో చాలా మార్పు వచ్చిందని ఆడ, మగ ఎవరైనా ఒకటే అనే భావన పెరిగిందని ఆడపిల్లల ఉజ్వల భవిష్యత్తుకు స్వేచ్ఛగా ఎగరనిద్దాం ఎదగనిద్దామని జగిత్యాల ప్రాజెక్ట్ సిడిపిఓ మమత అన్నారు. మంగళ వారం రాయికల్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బేటి బచావో బేటి పడావో అనే కార్యక్రమం 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో పిల్లలకు మానసిక ఆరోగ్యము, ప్రేరణ,బాలికల విద్య ప్రాముఖ్యత, సమాజంలో బాలికలు మెలగాల్సిన పద్ధతులు అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడ పిల్లలకు అండగా ఉండటంతో పాటు బాలిక విద్య ప్రాముఖ్యత, వారి ఆరోగ్యం పోషణపై అవగాహన కల్పించడం, లింగ సమానత్వం కోసం 2008 జనవరి 24 నుంచి జాతీయ బాలిక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. నేషనల్ క్రైమ్ గణాంకాల ప్రకారం పోక్సో చట్టం కింద నమోదవుతున్న నేరాల్లో 99 శాతానికి పైగా బాలికలే బాధితులు ఉంటున్నారు. దేశంలో ప్రతి 1000 మంది బాలురకు 964 మంది బాలికలు మాత్రమే ఉంటున్నారని అన్నారు.భావి తరాలను దృష్టిలో ఉంచుకొని బాలికల హక్కులను గుర్తిస్తూ 18 ఏళ్ల వరకు విద్య, వైద్యం, ఆరోగ్యం అందించాల్సిన బాధ్యత మన అందరిదీ అన్నారు.ఆడపిల్లల విద్యను ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు సూచించారు.బాల్య వివాహాల రూపంలో బాలికల యొక్క హక్కులకు భంగం కలుగుతుందని వారు 23 సంవత్సరాల వచ్చేంత వరకి లేదా ఒక వృత్తిలో పదేంత వరకి వివాహం చేసుకోరాదని సూచించారు. ప్రస్తుత తరుణంలో పిల్లలు అనేక రకాల ఆకర్షణలకి ముఖ్యంగా మొబైల్,ఫోన్ ,డ్రగ్స్, ప్రేమ అనే అంశాలకు ఆకర్షితులు కావద్దని అదే వారి బంగారు భవిష్యత్తుకు ఆటంకం కలిగిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి సురేష్,మహిళ సాధికారత అధికారి స్వప్న,సఖి కేంద్రం కౌన్సిలర్ గౌతమి,ప్రధానోపాధ్యాయులు పొన్నం రమేష్, సూపర్వైజర్లు పద్మావతి, సువర్ణ,అంగన్వాడి ఉపాధ్యా యులు ఎలిగేటి సుజాత,పద్మ,సుమలత, సింధూరి,రాజేశ్వరి,లావణ్య పాల్గొన్నారు.

# వృద్ధుల ఆత్మహత్యలపై విచారణ జరుపాలి

**-సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 11 :** రాష్ట్రంలో వృద్ధులు ఎక్కడ ఆత్మహత్యలకు పాల్పడ్డా వారి మృతి పట్ల విచారణ జరిపించాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలో వృద్ధుల ఆత్మహత్యలు-పిల్లల వేధింపులు, అభద్రత,నివారణ అన్న అంశముపై తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లోని అసోసియేషన్ కౌన్సెలింగ్ కేంద్రంలో జిల్లా స్థాయి అవగాహన సమావేశం నిర్వహించారు. పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్ మండలం మియాపూర్ కు చెందిన గండి వీరేశం అనే వృద్ధుడు కొడుకు,కోడలు తిట్టి ఇంటి లో నుంచి వెళ్లి పొమ్మనడంతో మనస్తాపం తో ఉరి వేసుకొని ఆత్మ హత్యకు పాల్పడిన ఘటనకు కారకులైన కొడుకు,కోడలు పై చర్యలుతీసుకోవాలని పోలీసులను కోరుతూ అసోసియేషన్ ప్రతినిధులు వీరేశం మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. సమావేశం లో రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఆత్మహత్యల వంటి భాదాకర నిర్ణయం తీసుకొని తమ జీవితానికి ముగింపు కోరుతున్న వారిలో ఎక్కువ మంది వృద్ధులే ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కాలంలో వారి పోషణను కొందరు కొడుకులు,కొడళ్లు,కూతుర్లు పట్టించు కోక పోవడం, వయోవృద్ధులైన తల్లిదండ్రులను హింసకు గురిచేయడం, బలవంతంగా వారి ఆస్తులను తమ పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకోవడం, వంటి విపరీత ధోరణులు కన్పిస్తున్నా యన్నారు. జిల్లాలో పలువురు నిరాదరణకు గురైన వయోవృద్ధులు తమ అసోసియేషన్ ను ఆశ్రయిస్తు న్నారని,కౌన్సెలింగ్ చేస్తే కొందరు ఆదరిస్తున్నారని,మరి కొందరు వినక పోతే జిల్లాలోని జగిత్యాల,కోరుట్ల, మెట్ పల్లి డివిజన్ల ఆర్డీవోల వద్దకు వారిని తీసుకు వెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ఆర్థిక,ఆరోగ్య సమస్యల ఒత్తిళ్లతో వృద్ధులు తీరని అభద్రతకు గురవుతున్నారని ,నివారించడానికి వారిని ఆదరిస్తూ జాగ్రత్తగా చూసుకోవడం వారి కొడుకులు, కొడళ్లకు,కూతుర్లకు, వారి పిల్లలతో సహా అందరి పవిత్ర కర్తవ్యమన్నారు. సీనియర్ సిటిజన్స్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి బలమైన ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగం అత్యవసరమని తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహారావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ల దృష్టికి తీసుకు పోయామన్నారు. వారు సానుకూలంగా స్పందించారన్నారు. కేంద్రప్రభుత్వం 2019 లో పెట్టిన వయోవృద్ధుల సంరక్షణ చట్టంలో ప్రయోజకర సవరణలను రాజకీయాల కతీతంగా పార్లమెంట్ సమావేశాల్లో ఆమోదానికి అన్ని పార్టీలు కృషి చేయాలన్నారు. వృద్ధాప్య జనాభా నిర్దిష్ట అవసరాలను తీర్చడానికి ఆరోగ్య వ్యవస్థకు కొత్త రూపమివ్వాల్సిన అవసరం ఉందని,సీనియర్ సిటిజన్స్ కు బ్యాంకులు,ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లలో,రవాణా వ్యవస్థల వద్ద ఎక్కువ కాలం నిలబెట్టి ఉంచడం మన దేశ నాగరిక విలువలకు వ్యతిరేకమని ,వారికి సహకారాలు అందించాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పిలుపునిచ్చారనే విషయాన్ని గుర్తు చేశారు.ఈ సమావేశంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్లుల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత రెడ్డి,బొల్లం విజయ్,ఎం.డి.యాకుబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల అశోక్ రావు, కొయ్యడ సత్యనారాయణ, డిండిగాల విఠల్,సూర్యనారాయణ రాజు,వేముల దేవరాజం, పూటూరి గౌరీశంకర్, సీనియర్ న్యాయవాది పి.సతీష్ రాజ్, మానాల కిషన్,సింగం గంగాధర్, ,నక్క ఇంద్రయ్య, కండ్లే గంగాధర్, దుబ్బేశం, నారాయణ,సయ్యద్ యూసుఫ్,ఎం.డి. ఎక్బాల్, జాఫర్,కాలగిరి గంగారెడ్డి, పబ్బా శివానందం, వొజ్జల బుచ్చిరెడ్డి, వి.ప్రభాకర్ రావు, రాజ్ మోహన్,లక్ష్మీ నారాయణ,,కస్తూరి సుధాకర్,, జంగిలి రామానందం,కుంటాల కిషన్,ఉప్పుగల్ల మురళి, వేణుగోపాల్ రావు,మహిళా ప్రతినిధులు బైరి రాధ,కస్తూరి శ్రీ మంజరి, గంగం జలజ, సింగం పద్మ, బక్కశెట్టి లక్ష్మీ,జిల్లా,డివిజన్,వివిధ మండలాల సీనియర్ సిటిజన్స్ ,వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంగరగ వైభవంగా బ్రహ్మోత్సవాలు



**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 11:** జిల్లా కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో అంగరగవైభవంగా 49వ బ్రహ్మోత్స వాలు వేద మంత్రోచ్ఛారణల మధ్య కొనసాగుతున్నాయి. మంగళవారం స్థాపిత దేవతల పూజ, వేద మాత గాయత్రి మాతకు పంచామృత అభిషేకం, స్థాపిత దేవత హవనం, సామూహిక లలిత సహస్రనామ పారాయణం, డోలోత్సవం, వేద సదస్సు, మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు సాగుతున్నాయి. ఈ వేడుకలను వీక్షించేందుకు భక్తులు తరలివచ్చారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు మేడిపల్లి శ్రీనివాస్ శర్మ, తిగుళ్ల విష్ణు శర్మ, భారత్, ఆంజనేయులు, పద్మశాలి సేవా సంఘం అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పరామర్శ



**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 11 :** జగిత్యాల పట్టణ నాయిని బ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షులు పెండెం గంగారాం ను ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. గంగారాం ఇటీవల కాలు ఫ్యాక్చర్ కాగా ఆపరేషన్ చేయించుకుని ఇంట్లో రెస్ట్ తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న జీవన్ రెడ్డి ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు.ఎమ్మెల్సీ వెంట జగిత్యాల నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పెండెం మహేందర్,మాజీ కౌన్సిలర్ ముత్తినేని వెంకట్, రమేష్ తదితరులున్నారు.

## అర్చకునిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 11 :** చిలుకూరి బాలాజీ ఆలయ అర్చకుడిపై భౌతిక దాడి చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం జిల్లా కేంద్రంలోని శ్రీమదేశ్వర స్వామి ఆలయంలో భక్తులు ఆలయం ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సిరిసిల్ల పార్థసారధిశర్మ మాట్లాడుతూ భక్తునికి భగవంతునికి మధ్య అనుసంధాన కర్తగా ఉండే ఆలయ అర్చకుని పై భౌతికదాడి చేయడం శోచనీయమన్నారు, అర్చకో హరిస్సాక్షాత్ అని భక్తులు నమ్ముతారని అలాంటి అర్చకుని పై కఠినమైనటువంటి పదజాలాన్ని వాడుతూ రామరాజ్య స్థాపనకు మాతో కలిసి రావాలని వీర రాఘవరెడ్డి అనే వ్యక్తి తన గుంపుతో చిలుకూరు బాలాజీ అర్చకుని పై ఒత్తిడి తీసుకురావడం ఖండిస్తున్నామన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి సదరు సంఘటన పై స్పందించి ఫోన్ ద్వారా ఆలయ అర్చకునితో మాట్లాడి మనోధైర్యం కలిగేలాగా హామీ ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులు స్టడీ హవర్లను వినియోగించుకోవాలి



**చురకలు విలేకరి, ఎండపల్లి, ఫిబ్రవరి 11 :** గోడిసెలపేట గ్రామ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఎండపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జక్కుల శ్రీనివాస్ తన స్వంత ఖర్చులతో ఆ గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు సాయంత్ర వేళల్లో నిర్వహించి స్టడీ అవర్లలో వారనికై సరిపడా స్నాక్స్ లని అందించుటకు కావలసిన సామాగ్రిని గ్రామ కార్యదర్శి హఫీజ్ ద్వారా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకం జయ , అమ్మ ఆదర్శ కమిటీ ఛైర్మన్ ఒరగంటి లత అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మండలంలోని 10 వ తరగతి విద్యార్థులు సాయంత్రపు స్టడీ అవర్స్‌లను ఉపయోగించు కోవాలని ఉపాధ్యాయ బృందం వంద శాతం ఉత్తీర్ణత కొరకు కృషి చేయాలని ఎంపిడిఓ జక్కుల శ్రీనివాస్ తెలిపారు.

# విలేకరులకు సన్మానం చేసిన మాజీ జడ్పీటీసీ సభ్యులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట పిబ్రవరి 11 :** ప్రజలకు ప్రభుత్వానికి వారదిగా పని జర్నలిస్టు లు నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఏర్పాటు చేసుకోగా ఎల్లారెడ్డి పేట మాజీ జెడ్పీటీసీ సభ్యులు చీటి లక్ష్మణ్ రావు, సింగిల్ విండో జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దుంపేటి గౌరీ శంకర్,ప్రధాన కార్యదర్శి శ్యామంతుల అనిల్, సహాయ కార్యదర్శి కులేరి కిషోర్, ఉపాధ్యక్షులు కట్టెల బాబు, సీనియర్ జర్నలిస్టులు నిమ్మ బాల్ చందర్ రెడ్డి, బుర్క బాబ్జి, కొండెపు జగదీష్,ఉరిమడ్ల నరేష్ రెడ్డి, రవికాంత్, కృష్ణ లకు శాలువలు కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీడియా ఫోర్త్ ఎస్టేట్ అని ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా ఉండి ప్రజా ప్రయోజనాలకు కృషి చేస్తూ నిరంతరం అక్షర రూపంలో పత్రికల్లో రాస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ గుల్లపల్లి నరసింహారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎలగందుల నర్సింలు బంధారపు బాల్రెడ్డిలు పాల్గొన్నారు.

# కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని కేఎంసి ప్రిన్సిపాల్‌కు విజ్ఞప్తి

**-ప్రిన్సిపాల్ రాంకుమార్ రెడ్డికి వినతిపత్రం సమర్పించిన కార్మిక నేత జే సుధాకర్**



**చురకలు ప్రతినిధి,హనుమకొండ ఫిబ్రవరి 11 :** కాకతీయ వైద్య కళాశాల ఉమెన్ అండ్ మెన్స్ హాస్టల్ నందు 86 మంది కార్మికులకు గత 7 నెలలుగా వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు వీరందరికీ వెంటనే 7 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ కాకతీయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంకుమార్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జిల్లపల్లి సుధాకర్ మాట్లాడుతూ 86 మంది హాస్టల్ వర్కర్స్ 7 నెలల గా వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సోమవారం నుండి పని బంద్ చేసి ఆందోళన చేస్తామని అధికారులకు తెలియచేశారు. ఇప్పటికైనా కలెక్టర్ వెంటనే స్పందించి 7 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కే ఎం సి బ్రాంచి నాయకులు అల్లం రమేష్ , రాణి, రాజకుమారి, రాము, శశి , మంద కవిత , రవి , బాబు, వంశీ , సుమన్ , నరేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష సామాగ్రి, నిత్యవసర వస్తువులు పంపిణీ

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 11 :** మీటి ఈవెంట్స్ హైదరాబాద్ సీఈఓ అత్తాపురం తిరుపతి సంధ్యారాణి పెళ్లి రోజు సందర్భంగా వారి సహకారంతో నెలకు వంద ఆపదలో అండ అనే స్ఫూర్తితో నిర్వహిస్తున్న సింగరేణి యువ బలగం గురించి తెలుసుకొని వారి కుటుంబంలో జరిగే శుభ సందర్భాన్ని తోటి వారికి సహాయం చేయాలనే గొప్ప ఆలోచనతో సింగరేణి యువ బలగంను సంప్రదించగా బేగంపేట్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి మరియు కెరీర్ గైడెన్స్ సంబంధించిన వివరాలతో కూడిన చాట్ ను పంపిణీ చేయడం జరిగింది. సింగరేణి యువ బలగం ప్రతినిధి మాట్లాడుతూ మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ పరీక్షలకు చదవడానికి ముందే గోల్ సెట్ చేసుకోవడం వల్ల చదవాలని అనిపిస్తుంది. చదివేటప్పుడు చదువుతున్న అంశాన్ని ఒక బొమ్మలాగా మనసులో వేసుకొంటే దేని తరువాత ఏమి రాయలో బాగా గుర్తు ఉంటుంది. చదివేటప్పుడు జవాబుల్లో ముఖ్యమైన అంశాలను వాటిని ఒక దగ్గర రాసుకోవడం వల్ల రివిజన్ చేసేటప్పుడు చాలా ఉపయోగ పడుతుంది.ఏదైన సబ్జెక్ట్‌లో సందేహం వస్తే మొదట మీరు ప్రయత్నం చేయండి, అప్పటికి అర్థం కాకపోతే అప్పుడు టీచర్‌లను తెలుసుకోవాలి.పరీక్షల సమయంలో చదువుకో వాలి కదా అని తిండిని నిద్రని నిర్లక్ష్యం చేయకూడదు.పరీక్షల సమయంలో కూడా ఆరు గంటలపాటు నిద్ర ఉండేట్టు చూసుకోవాలి.నిద్ర మేల్కొని చదివితే తీరా పరీక్షముందు ఆరోగ్యం మీద ప్రభావం చూపుతుంది.



తిండి విషయంలో కూడా తగుజాగ్రత్తలు తీసుకోవాలి. ఇట్టి సమయంలో పిల్లలకు వారి తల్లిదండ్రుల మద్దతు చాలా అవసరం ఎంతో ఉందని తెలిపారు.అలాగే పన్నూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి మూడు వేల రూపాయల విలువగల నిత్యవసర సరుకులను అందజేయడం జరిగింది. యువ బలగం ప్రతినిధి బుడిగే క్రాంతి మాట్లాడుతూ పెళ్లి రోజుని పురస్కరించుకొని సింగరేణి యువ బలగం ద్వారా సేవ కార్యక్రమాలు చేసే అవకాశం ఇచ్చిన మీటి ఈవెంట్స్ హైదరాబాద్ సీఈఓ అత్తాపురం తిరుపతి సంధ్యారాణి గార్లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ రామకృష్ణ , మల్కాల భారత్ భవ్య,విమల,మదాసీ శ్రీను, కోమకుల శ్రీనివాస్,గౌడ సత్తయ్య,మంద సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ కారుల సంఘం జిల్లా కో కన్వీనర్ నియామకం

**చురకలు విలేకరి. బీర్‌పూర్ ఫిబ్రవరి 11 :**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రానికి చెందిన యువకుడు మామిడిపల్లి ధనుంజయ్ ని తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా కో కన్వీనర్ గా నియమిస్తూ. జిల్లా కన్వీనర్ చింత గంగాధర్ నియమాక పత్రం అందజేసినట్టు ధనుంజయ్ తెలిపారు.



ఈ సందర్భంగా ధనుంజయ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా కో కన్వీనర్ గా నియమించిన జిల్లా కన్వీనర్ చింతల గంగాధర్ కు తన ఎన్నికకు సహకరించినటువంటి రాష్ట్ర అధ్యక్షులు దాసర్ల శ్రీశైలం, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఘర్షకుర్తి రమేష్, మండల అధ్యక్షులు జక్కుల చంద్రయ్య, మండల ప్రధాన కార్యదర్శి చల్ల లక్ష్మణ్ కు బీర్పూర్ మండల తోటి ఉద్యమకారులకు ధన్యవాదాలు తెలుపుతున్నట్టు తెలియజేశారు. అంతేకాకుండా ఉద్యమకారుల సంక్షేమం కోసం పార్టీలకతీతంగా ఉద్యమకారులందరినీ సంఘటితం చేసి న్యాయబద్ధమైన హక్కుల సాధన కోసం పోరాడుతానని తెలియజేశారు.

## స్వదేశీ మేళా క్రీడా పోటీల్లో మానేరు విద్యార్థుల ప్రతిభ



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 11 :** కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో వారం రోజులుగా జరుగనున్న స్వదేశీ మేళా సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడా పోటీల్లో కరీంనగర్ లోని మానేరు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు సత్తా చాటినట్లు పాఠశాల పీఈటీ సిలివేరి మహేందర్ తెలిపారు. బాలికల ఖోఖో పోటీల్లో మానేరు సీబీఎస్ఈ పాఠశాల ప్రథమ, బాలుర ఖోఖో పోటీల్లో సాయి మానేరు పాఠశాల ప్రథమ, మానేరు సీబీఎస్ఈ పాఠశాల ద్వితీయ బహుమతులు సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి అభినందించారు. విద్యార్థులు క్రీడల్లో రాణించినట్లే విద్యలోను రాణించాలన్నారు. మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతా రెడ్డి, ప్రిన్సిపల్‌లు రాజు చాకో, సరితా రెడ్డి, పీఈటీలు సిలివేరి మహేందర్, తిరుపతి, స్వామి, జహేద, శిరీషలతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డికి ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఫిబ్రవరి 11 :** రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షునిగా గుండారపు కృష్ణారెడ్డి ఎన్నిక కాగా మంగళవారం అక్కపల్లి గ్రామానికి చెందిన రెడ్డి సంఘం సభ్యులు వారి సంఘ భవనంలో కృష్ణారెడ్డికి శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం ప్రతినిధులు గోగూరి ప్రథీఫ్ రెడ్డి, కొప్పుల రవీందర్ రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, భూంరెడ్డి, రవీందర్ రెడ్డి జంకె లచ్చిరెడ్డి, జంకె జనార్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**చురకలు విలేఖరి వీణవంక ఫిబ్రవరి 11 :** వీణవంక మండల పరిధిలోని దేశయిపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులుగా ముసిపట్ల శశిధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రాజీ రెడ్డి లు మల్లారెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులుగా నిమ్మల సమ్మయ్య,ప్రధాన కార్యదర్శిగా గుమ్మడి సంపత్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి,ఎండీ సాహెబ్ హుస్సేన్, గంగాడి తిరుపతి రెడ్డి, నల్ల కొండల్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు మేకల ఎల్లారెడ్డి, కర్ర తిరుపతి రెడ్డి, దూలం సమ్మయ్య, పల్లెర్ల కిరణ్,కట్కూరి ఉపేందర్ రెడ్డి, నాగిడి రాంరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు పోతరవెన సతీష్,ప్రధాన కార్యదర్శి చింతల హరీష్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

# స్వదేశీ మేళాలో ప్రారంభమైన ఉద్యోగ మహోత్సవ్

**-ఉద్యోగ స్టాల్స్ ను ప్రారంభించిన స్వదేశీ జాగరణ మంచ్ కన్వీనర్ ముక్క హరీష్ బాబు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 11 :** స్వదేశీ మేళాలో భాగంగా ఏర్పాటుచేసిన ఉద్యోగ మహోత్సవ్ కార్యక్రమం మంగళవారం రోజున కరీంనగర్ పట్టణం అంబేద్కర్ స్టేడియంలో ప్రారంభమైంది. ఇట్టి ఉద్యోగ మహోత్సవ్ ప్రోగ్రామ్స్ సందర్భంగా స్టేడియంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను స్వదేశీ జాగరణ మంచ్ కన్వీనర్ ముక్క హరీష్ బాబు ప్రారంభించారు. 110 కంపెనీలు, వివిధ సంస్థలు ఇక్కడ ఉద్యోగ స్టాల్స్ ఏర్పాటు చేసిన నేపథ్యంలో దాదాపు 6000 నిరుద్యోగ యువతీ యువకులు జాబ్స్ కోసం రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో స్వదేశీ మేళ బాధ్యులు ముక్క హరీష్ బాబు మాట్లాడుతూ స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో ఈ నెల 11 నుండి 16 వరకు అంబేద్కర్ స్టేడియంలో తలపెట్టిన 'స్వదేశీ మేళాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించే లక్ష్యంతో స్వదేశీ మేళ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా 6 రోజుల పాటు జరిగే ఈ స్వదేశీ మేళాలో దాదాపు 2 లక్షల మంది పాల్గొనేలా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రధానంగా దేశీయ ఉత్పత్తులను సంబంధించి ఇక్కడి స్టాల్స్ ఏర్పాటు చేయనున్నారని, 210కి పైగా స్టాల్స్ బుధవారం నుండి పూర్తిస్థాయిలో ప్రారంభమవుతయ న్నారు. ఉద్యోగాల కల్పన కోసం 110 కంపెనీలు స్వదేశీ మేళాలో స్టాల్స్ ఏర్పాటు చేశారని, దాదాపు 1000 మందికి ఉద్యోగ కల్పన లక్ష్యంగా ఉద్యోగ మహోత్సవ్ కార్యక్రమం ఇక్కడ జరుగుతుందన్నారు. స్వదేశీ మేళా కో కన్వీనర్ కళ్లెం వాసుదేవరెడ్డి మాట్లాడుతూ స్వదేశీ మేళా ప్రోగ్రాంలో భాగంగా బుధవారం రోజున పది గంటల నుండి ఒంటిగంట వరకు పాలిటెక్నిక్ , ఇంజనీరింగ్ విద్యార్థులకు వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దీనికి ముఖ్యఅతిథిగా పిటిసి సూపరింటెంట్ శ్రీనివాస సుంకర , మాజీ డిఆర్డిఓ డైరెక్టర్ డాక్టర్ సతీష్ రెడ్డి,విజయానంద్, ఇంద్రసేనారెడ్డి లాంటి ప్రముఖులు హాజరవుతారని తెలిపారు. సాయంత్రం వేళ ప్రతిరోజు సాంస్కృతి కార్యక్రమాలు 6 నుండి 9.30 వరకు ఉంటాయని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో స్వదేశీ మేళా బాధ్యులు మాధవరావు, గంప వెంకట్,, ఉట్కూరి రాధాకృష్ణారెడ్డి , రఘురామ కృష్ణంరాజు పాల్గొన్నారు.

# సింగాపురంలో.. ఘనంగా రెండో రోజు బ్రహ్మోత్సవాలు

**-గోవింద నామస్మరణతో పులకించిన ఆలయం**
**-పెద్ద ఎత్తున హాజరైన భక్తులు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్, ఫిబ్రవరి 11 :** హుజురాబాద్ మండలం సింగాపురంలోని శ్రీ పద్మా గోదా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజైన మంగళవారం వివిధ కార్యక్రమాలు జరిగాయి. మొదట నవ కలశ పూజ నిర్వహించారు. 9 కలశాలకు పూజ నిర్వహించి, పవిత్ర జలంతో.. స్వామివారికి అభిషేకం నిర్వహించారు. స్వామి వారి పంచామృత అభిషేకం చూసిన భక్తులు పరవశించిపోయారు. ప్రముఖ వేద పండితులు పణతుల మేఘరాజ్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు మంత్ర పట్టణం చేస్తుండగా..శాస్త్రోక్తంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం హెూమాది కార్యక్రమాలు నిర్వహించారు. హెూమ కార్యక్రమంలో.. ఆలయ చైర్మన్, మాజీ ఎంపీ కెప్టెన్ వి లక్ష్మి కాంతారావు మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్, కిషన్ రావు దంపతులు పాల్గొన్నారు. అనంతరం స్వామివారి రథయాత్ర నిర్వహించారు. భక్తుల గోవింద నామస్మరణ మధ్య.. రథయాత్ర జరిగింది. అనంతరం.. స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం హెూమంతో పాటు పల్లకి సేవ నిర్వహించారు. రెండో రోజు బ్రహ్మోత్సవాల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. స్వామి వారి అమ్మవారి విగ్రహాలను అలాగే ఉత్సవ విగ్రహాలను పూలమాలలతో సుందరంగా అలం కరించారు. వేద పండితులు పణతుల మేఘరాజ్ శర్మతో పాటు, కషోజ్జల రాజేశ్వర శర్మ, కశ్యప్ శర్మ, కిరణ్ శర్మ, ఆలయ అర్చకులు రఘునాథ ఆచార్య లు, భరత్ చార్యులు వేద పఠనంతో పాటు స్వామివారికి కైంకర్యాలు నిర్వహించారు.

**నేడు సింగాపురం వెంకన్న కళ్యాణం**

హుజురాబాద్ మండలం సింగాపురంలో జరుగుతున్న శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు చివరి రోజు అయిన బుధవారం స్వామివారి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుందని ఆలయ కమిటీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ తెలిపారు. భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఉదయం పూర్ణా హుతి, అనంతరం గరుడ వాహన సేవ, తదనంతరం.. కళ్యాణోత్సవం జరుగుతాయని ఆయన తెలిపారు.



# జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**చురకలు విలేఖరి వీణవంక ఫిబ్రవరి 11 :** హుజురాబాద్ నియోజకవర్గం వీణవంక మండలం కేంద్రంతో పాటు చల్లూరు గ్రామంలో మంగళవారం ఓ ప్రైవేట్ స్కూల్స్ లో ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి కి మద్దతుగా బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో అంజిరెడ్డి సతీమణి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు చిన్నమైల్ గోదావరి తో పాటు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప ఎలక్షన్స్ ప్రచారంలో పాల్గొని గ్రామాలలో గ్రాడ్యుయేట్ లైన ఆడపడుచులను ఓటు అభ్యర్థించడం జరిగింది. బిజెపి పార్టీ మద్దతు పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థికి గెలిపిస్తే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు నరేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి నర్సింహా రాజు,మాజీ మండల అధ్యక్షులు ఆదిరెడ్డి,ఐటీ సెల్ కన్వీనర్ వినోద్ ,సీనియర్ నాయకులు పెద్ది మల్లారెడ్డి, ముత్యాల రవీందర్ ,శ్రీనివాస్ లింగారెడ్డి ,గణపతి,భాస్కర్,గోవింద రెడ్డి,సమ్మయ్య, మాధవి, వీణ,హరీష్ పాల్గొన్నారు.



## శ్రీ రంగరాజన్ ఆచార్యులుపై దాడిచేసినవారిని కఠినంగా శిక్షించాలి

**-ఎల్లారెడ్డిపేట మండల ధూప దీప నైవేద్య అర్చక సంఘం డిమాండ్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 11 :** చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకులు శ్రీ రంగరాజన్ ఆచార్యులు పై జరిగిన దాడిని ఎల్లారెడ్డిపేట మండల ధూప దీప నైవేద్య అర్చక సంఘం మంగళవారం తీవ్రంగా ఖండించారు,ఇకపై ఇలాంటి సంఘటనలు పునరావృతం అయినట్లయితే సంఘం తరపున తీవ్ర పరిణామాలు ఉంటాయని సంఘం హెచ్చరించింది,దాడిని తీవ్రంగా ఖండిస్తూ బాధ్యులపై చర్య తీసుకోవాలని మండల అధ్యక్షులు గోగ్గల్ల ఉమాశంకర్ శివా చార్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షులు బిట్కూరి నవీన్ చార్యులు కార్యదర్శి బిట్కూరి గోపాలచార్యులు కోశాధికారి మరిగంటి పురుషోత్తమాచార్యులు సహార్చకులు పాల్గొన్నారు.

## ఎన్పీడీసీఎల్ మైనార్టీ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్ ఈ



**చురకలు ప్రతినిధి పెద్దపల్లి ఫిబ్రవరి 11 :** పెద్దపల్లి జిల్లాలో పనిచేస్తున్న ఎన్ పి డి సి ఎల్ మైనార్టీ ఉద్యోగుల క్యాలెండర్ను ఎస్ ఈ మాధవరావు మంగళవారం ఆవిష్కరించారు. అలాగే జిల్లాలోని 14 మండలాల్లో పనిచేస్తున్న మైనార్టీ ఉద్యోగులు ప్రత్యేకంగా తయారు చేయించిన క్యాలెండర్ తో పాటు డైరీ ని ఆయన ఆవిష్కరించారు. ఆయా డైరీ క్యాలెండర్లను ఎస్ ఈ కార్యాలయంలో డి ఈ టెక్నికల్ రవీందర్ కు ఎకౌంట్స్ ఆఫీసర్ లక్పతి ,ఏడి కమర్షియల్ సుగుణయ్య, ఏఈ కమర్షియల్ ఆఫ్రిన్, డి ఈ ఆపరేషన్ పెద్దపల్లి తిరుపతి లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మైనార్టీ ఎన్పీడీసీఎల్ ఉద్యోగుల అధ్యక్షుడు సయ్యద్ అబ్జాల్, కార్యదర్శి ఎం ఏ రహీం, డివిజన్ అధ్యక్షుడు తహసీన్, డివిజన్ కార్యదర్శి, అహ్మద్ షరీఫ్, మంథని డివిజన్ అధ్యక్షులు సయ్యద్ షబ్బీర్ హుస్సేన్, కార్యదర్శి జహంగీర్, సయ్యద్ శంషొద్దీన్, షేక్ అబ్దుల్ మతిన్, మహమ్మద్ మునీర్ అలీ, ఏ ఈ సైఫుద్దీన్ ఏ ఈ, ముబార్షిత్, షారుక్, ఎండి వసీమ అలీ, అలిముద్దీన్, పఠాన్, మహమ్మద్ షఫి, సయ్యద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి పోస్టర్ను ఆవిష్కరించిన కమిటీ చైర్మన్ రామిడి శ్రీధర్



**చురకలు విలేఖరి వీణవంక ఫిబ్రవరి 11 :** వీణవంక మండల కేంద్రంలోని శ్రీ శివాలయంలో మహాశివరాత్రి కళ్యాణ మహోత్సవం సందర్భంగా మంగళవారం పోస్టర్ ను ఆవిష్కరించిన కమిటీ చైర్మన్ రామిడి శ్రీధర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సుబ్రమణ్యం, అల్లెంకి సాంబమూర్తి, శ్రీనివాస్, నాగన్న, రవి, విశ్వంబర్ అనిల్, సునీల్, సాయిరాం, దినేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీలో స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించాలి

**-పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (ఢిల్లీ) ఫిబ్రవరి 11 :** కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు కేవలం గిరిజనులపై చేసిన మోసం మాత్రమే అని నిజమైన అభివృద్ధి కాదు అన్నారు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ. నేను స్థిరత్వానికి పెద్ద మద్దతుదారుడిని అయినప్పటికీ, అభివృద్ధి పథంలో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. మంగళవారం నాడు పార్లమెంట్ లో ఎంపీ మాట్లాడుతూ నా జిల్లాలో పెద్దపల్లి, రామగుండం ప్రాంతంలోని ఎన్టీపీసీ విస్తరణలో కొత్త విద్యుత్ ప్లాంట్లకు సంబంధించి స్థానికంగా నష్ట పోతున్న వారికి మినహాయింపు వర్తింపజేయ కపోవడమే భారీ విద్యుత్ నష్టాలను కలిగిస్తుందని అన్నారు. పెద్దపల్లి మరియు రామగుండం ప్రాంతాల్లో స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించబడాలని, ఉద్యోగ కల్పనతో నిరుద్యోగం పోవడమే కాకుండా ఈ ప్రాంతంలోని స్థానికులకు మెరుగైన మౌళిక వసతులు చేకూరుతాయన్నారు, స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని గట్టి డిమాండ్ చేస్తున్నా నన్నారు. భూమి కోల్పోయిన వారికి ఆర్ఎస్ఆర్ ప్యాకేజీ కింద ఏదో విధంగా సహాయం అందించాలని ప్రశ్నించారు, ఎన్టీపీసీ విస్తరణ కారణంగా రామగుండంలోని మాతంగి కాలని తీవ్రంగా నష్టపోతున్నారని వారికి ఏదైనా మార్గం చూపి కొత్త విస్తరణలో ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని పార్లమెంట్లో ఎంపీవంశీకృష్ణ తన గళం విప్పారు.

## అస్పత్రుల్లో పేద ప్రజలకు
# ఉచితంగా మందులు సరఫరా, వైద్యం అందించాలి

**-ముజాహిద్ హుస్సేన్**




**చురకలు విలేఖరి,హుజురాబాద్, ఫిబ్రవరి, 11 :** మంగళవారం రోజు హుజురాబాద్ ప్రభుత్వా హాస్పటల్ కు అకస్మిక తనకి నిమిత్తం చేయడానికి వచ్చిన కరీంనగర్ ఏరియా హాస్పిటల్ ఆర్ ఎం ఇన్చార్జ్ సుప్రీంటెంట్ డాక్టర్ నవీన కు హుజురాబాద్ జామి మస్జిద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కలసి హుజురాబాద్ పట్టణంలో వంద పడకల హాస్పటల్లో అన్ని రకాలుగా ట్రీట్మెంట్ ఉచితంగా మందులు నారోగ్యాలకు గురి అయిన పేషంట్లకు హుజురాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ లో ట్రీట్మెంట్ పొందడానికి వచ్చిన పేషంట్లకు హుజురాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ లో అడ్మిట్ చేసుకొని వారికి అన్ని రకాల పరీక్షలు చేసి వారికి ఏ రోగం ఉందో ఆ రోగానికి సంబంధించిన ఉచితంగా ప్రభుత్వం ద్వారా వస్తున్న మందులను వారికి అప్పగించండి హుజురాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ లో పేషంట్ అడ్మిట్ అయిన వారికి ఆరోగ్యముగా కోలుకున్న తర్వాతనే అతనికి హుజురాబాద్ ప్రభుత్వ హాస్పటల్ నుండి డిశ్చార్జ్ చేయండి ఇప్పటివరకు ఎలా కొనసాగిందంటే హుజురాబాద్ ప్రభుత్వ హాస్పటల్ కు ఎవరైనా పేషెంట్ వచ్చినచో అతని చేతిని కూడా ముట్టకుండానే వెంటనే మీరు వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కు లేక ప్రైవేట్ హాస్పటల్ కు వెళ్లి ట్రీట్మెంట్ పొందండి అని చెప్పి ఉచిత సలహా ఇచ్చుకుంటూ 108 తెప్పించుకొని ఎంజిఎంకు వెళ్ళండి అని చెప్పినారు కానీ ఇకముందు ఇలాంటి ఉచిత సలహాలు ఇవ్వటం వైద్య ఆరోగ్య అధికారులు మానుకోవడానికి వైద్యాధికారులతో చర్చించి వారికి మీ ద్వార అలా చేయకండి అని మీరు వారందరికీ చెప్పండి అని కరీంనగర్ ఏరియా హాస్పిటల్ ఆర్ఎం సుప్రీం టెంట్ డాక్టర్ నవీనకు హుజురాబాద్ జామే మజీద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు ప్రభుత్వ హాస్పటల్ పేద ప్రజలు తినడానికి తిండి లేక ఉండడానికి ఇల్లు లేని ఆర్థిక పరిస్థితులు బాగోలేక అనారోగ్యాలకు గురి అయినప్పుడు ప్రభుత్వ హాస్పిటల్లో ట్రీట్మెంట్ పొందడానికి వచ్చిన పేషంట్లతో మంచిగా మాట్లాడి వారికి ఎలాంటి రోగాలు ఉన్నాయో అలాంటి రోగాలకు సంబంధించిన మందులను వారికి ఉచితంగా అందజేసి 100 పడకల హుజురాబాద్ హాస్పటల్లో ఆ పేద పేషెంట్ కు అడ్మిట్ చేసుకొని అన్ని రకాలుగా అనారోగ్యాలతో గురి అయ్యి వచ్చిన వ్యక్తికి ఆరోగ్యం గా కోరుకున్న తర్వాత అతనికి హుజురాబాద్ ప్రభుత్వ హాస్పటల్ నుండి డిశ్చార్జ్ చేయండి అని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కరీంనగర్ ఆర్ఎం సుప్రెంటెంట్ డాక్టర్ నవీనకు హుజురాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ సుప్రీం టెంట్ డిఆర్ రాజేందర్రెడ్డి మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు

## కన్నాలలో కోతులను పట్టివేత



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 11 :** పాలకుర్తి మండలం కన్నాల గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు గౌసియా బేగం ఆధ్వర్యంలో మంగళవారం కోతులను పట్టించడం జరిగింది.రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కన్నాల గ్రామం లో కోతుల బెడద తీర్చేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు గౌసియా బేగం అన్నారు.ఈ సంధర్బంగా గౌసియా బేగం మాట్లాడుతూ...కన్నాల గ్రామ పంచాయతీ పరిధిలో కోతులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా తాము ప్రత్యేకంగా ఐటీ శాఖ మంత్రి వర్యులకి తెలియజేయడం జరిగింది. మంత్రి శ్రీధర్ బాబు వెంటనే అధికారులకి చెప్పి తగిన చర్యలు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సారి పకడ్బందీ గా వాటిని కోతులను పూర్తిస్థాయిలో తరిమించేసెందుకు చర్యలు తీసుకుంటాం అని కోతులను పట్టే వారితో పట్టించి వాటిని అడవి ప్రాంతంలో వదిలి వేయడం జరుగుతుందని ప్రజలు ఇందుకు పూర్తి సహకారం అందించాలి అని కోరారు. త్వరలో పూర్తి స్థాయిలో కోతుల బెడద తీర్చేందుకు కృషి చేస్తానని గౌసియా బేగం తెలిపారు.

## నేడు సమ్మక్క - సారలమ్మ మినీ జాతర




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 11 :** కమాన్ పూర్ మండలంలోని పెంచికలపేట గ్రామంలో బుధవారం నుండి సమ్మక్క సారలమ్మ మినీ జాతర నిర్వహించబడు తుందని జాతర కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే ఈనెల బుధ,గురువార లో రెండు రోజులపాటు ఈ జాతర కొనసాగుతుందని భక్తులు భారీ ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. అలాగే ఈ మినీ జాతర సందర్భంగా ఇప్పటికే ఏర్పాట్లను జాతర కమిటీ చేశారు. కమాన్ పూర్ మండలంలోని ప్రజలు భక్తులు భారీ ఎత్తున హాజరుకావాలని అమ్మ వాళ్ళ దగ్గర ముగ్గులు చెల్లించుకోవాలని కోరారు.

# రెసిడెన్షియల్ విద్యాలయంలో సౌకర్యాలు ఎలా ఉన్నాయి?

**-విద్యార్థులను అడిగి తెలుసుకున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**-నర్మాల తెలంగాణ సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల విద్యాలయం ఆకస్మిక తనిఖీ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట పిబ్రవరి 11 :** రెసిడెన్షియల్ విద్యాలయంలో సౌకర్యాలు ఎలా ఉన్నాయి? మెనూ పాటిస్తున్నారా?" అని విద్యార్థులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆరా తీశారు. గంభీరావుపేట మండలం నర్మాలలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా విద్యాలయం ఆవరణ, తరగతి గదులు పరిశీలించారు. అనంతరం కిచెన్, స్టోర్ రూమ్ లో ఆయా ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. పదోతరగతి, ఇంటర్ విద్యార్థినులు రివిజన్ చేస్తుండగా, కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో మాట్లాడారు. విద్యాలయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? ఇంకా ఏ ఏ సౌకర్యాలు కావాలో అడిగి తెలుసుకున్నారు. పలు సబ్జెక్టుల్లో ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టారు.అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో నిత్యం చదవాలని పిలుపు నిచ్చారు. ప్రతి సబ్జెక్టులో వచ్చే సందేహాలు ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని, వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సృజన,ఉపాధ్యాయినులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన ప్రగతి వేదిక



**చురకలు విలేకరి, రాయికల్, ఫిబ్రవరి 11:** నాలుగు దశాబ్దాలుగా విద్యార్థుల ఉన్నతికి వారి భవిష్యత్తును తీర్చిదిద్దిన ప్రగతి స్కూల్ నేటికి ఒక వేదికగా సమున్నత స్థానం ఏర్పార్చుకుందని ప్రగతి స్కూల్ కరస్పాండెంట్ బాలె శేఖర్ జయ శ్రీ అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాల 40 వ వార్షికోత్సవ వేడుక"ప్రగతి విజయ యానం ఆర్ఆర్ కన్వెన్షన్ హాల్లో అట్టహాసంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన ప్రముఖులు మాట్లాడుతూ 40 సంవత్సరాల నిర్విరామ విద్యా బోధనలో ఓ గొప్ప మైలురాయిని సాధించింద న్నారు. పాఠశాల తప్ప మరే ఇతర రంగాలకు వెళ్లకుండా ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం వదులుకొని బడుగు బలహీన నిరుపేద విద్యార్థులకు విద్యనందించారన్నారు. విద్యారంగ చరిత్రలో ఎందరో విద్యార్థులను ఉన్నత స్థానానికి చేర్చి నిత్య శ్రామికుడి వలె సాంకేతిక విద్యను అవలంబిస్తూ విద్యా బోధనలో తనదైన నాలుగు దశాబ్దాల మైలురాయిని అధిగమించారని పేర్కొన్నారు. భవిష్యత్తులో రాయికల్ పట్టణ మండల ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించాలని పలువురు ప్రశంసించారు. ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవా లని, చదువుపై మక్కువను ఏర్పర్చు కోవాలని విద్యార్థుల కు సూచించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేకంగా ఊరు పల్లెటూరు... జానపద పాటలు... ఆహుతులను, తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. పాఠశాల ఉన్నతికి గత కొన్ని సంవత్సరాలుగా విద్యా బోధన చేస్తున్న అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బాలె జయశ్రీ , అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్,ఉపాధ్యాయ బృందము పోషకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా కార్యాచరణ

**-జగిత్యాల సర్కిల్ సూపరిండెంట్ ఇంజనీర్ ఇ. సాలియా నాయక్**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 11 :** రోజు రోజుకు ఎండలు విపరీతంగా పెరగడంతో విద్యుత్ డిమాండ్ కూడా క్రమేపి పెరుగుతున్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా వేసవికాల ముందస్తు కార్యచరణ చర్యలు చేపట్టామని జగిత్యాల సర్కిల్ సూపరిండెంట్ ఇంజనీర్ ఇ. సాలియా నాయక్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 10 న 15998 మెగావాట్ల గరిష్ట డిమాండ్ నమోదు అయ్యిందని తెలిపారు. సర్కిల్ పరిధిలో ఈ నెలలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 7న 4.738 మిలియన్ యూనిట్లు నమోదు అయ్యిందని , రాబోయే మూడు నెలల్లో కూడా గణనీయంగా విద్యుత్ డిమాండ్ పెరిగే అంచనాల ప్రకారం గత మూడు నెలల నుండి వేసవి కాల ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని అందుకు అనుగుణంగా సరిపడా మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశామని తెలిపారు . ఇందులో భాగంగా 117 కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశామని, 28 ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం కూడా పెంచామని వివరించారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో గాని, మెయింటెనెన్స్ సమయంలో గాని, ఇతర కారణాల చేత గాని ఒక లైన్ లో లేదా సబ్ స్టేషన్ లో విద్యుత్ సరఫరా నిలిచిపోయిన, నిలుపవలసిన సమయంలో ఆయా లైను లేదా సబ్ స్టేషన్ పరిధిలోగల విద్యుత్ వినియోగదారులకు ప్రత్యామ్నాయ లైను(ఇంటర్ లింకు లైన్) ద్వారా విద్యుత్ సరఫరా చేసేందుకు కొత్తగా 6 ఇంటర్ లింకింగ్ లైన్లను ఏర్పాటు చేశామన్నారు.అవసరం మేరకు కొత్త ఫీడర్ల ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఫిబ్రవరి చివరి కల్లా మిగతా పనులను పూర్తి చేస్తామని వివరించారు. పూర్తిగా వేసవికి సన్నద్ధం అయ్యామని ఎటువంటి అంతరాలు లేకుండా మెరుగైన విద్యుత్ సరఫరా చేస్తామన్నారు. ముందస్తుగా వేసవి కార్యచరణ సిద్ధం చేసుకోవడం వలన ఇదంతా సాధ్యమైందని తెలిపారు.

# ఏటిసి సెంటర్ నిర్మాణాన్ని మార్చి ఒకటి నాటికి పూర్తి చేయాలి

**-లేబర్ ,ఎంప్లాయిమెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి)ఫిబ్రవరి 11 :** పెద్దపల్లి ఐటిఐ సెంటర్ ప్రాంగణంలో జరుగుతున్న ఏటిసి భవన నిర్మాణ పనులను మార్చి 1నాటికి పూర్తి చేయాలని లేబర్, ఎంప్లాయిమెంట్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం లేబర్,ఎంప్లాయిమెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ , జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి పెద్దపల్లి ఐటిఐ ప్రాంగణంలో జరుగుతున్న ఏటిసి భవన నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా లేబర్ ,ఎంప్లాయిమెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ మాట్లాడుతూ,6 ట్రేడ్‌లతో యువతకు ఉపాధి శిక్షణ అందించేందుకు ఐటిఐ ప్రాంగణంలో నిర్మిస్తున్న ఏటిసి ( అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్) భవన నిర్మాణ పనులను మార్చి 1,నాటికి పూర్తి చేయాలని, నిర్మాణ పనులు పూర్తి చేసిన తర్వాత పరికరాలను అమర్చేందుకు చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ తెలిపారు.6 ట్రేడ్ కోర్సులకు సంబంధించి పరికరాలు ఐటిఐ కు చేరుకున్నాయని, భవన నిర్మాణం పూర్తయి అందుబాటులోకి వస్తే సంబంధిత పరికరాలను ఇన్ స్టాల్ చేసి యువతకు శిక్షణ తరగతులు ప్రారంభించవచ్చని అన్నారు.భవన నిర్మాణ పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు.పెద్దపల్లి ఐటిఐ కేంద్రం విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. ఐటిఐ సెంటర్ కు ఉన్న విద్యుత్ బకాయిలు 15 లక్షల 80 వేల రూపాయలను త్వరలో మంజూరు చేస్తామని అన్నారు. ఐటిఐ సెంటర్ ప్రహరీ కూడా మరమ్మత్తులకు ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. అనంతరం ఎటిసి సెంటర్ ప్రాంగణంలో కలెక్టర్ తో కలిసి ప్రిన్సిపల్ సెక్రటరీ మొక్కలు నాటారు.ఈ పర్యటనలో ప్రిన్సిపాల్ సెక్రెటరీ వెంట ఐటిఐ ప్రిన్సిపాల్ బుచ్చిరెడ్డి వెంకటరెడ్డి , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల పరిశీలన పూర్తి

**-పట్టభద్రుల నామినేషన్లలో 32 తిరస్కరణ**
**-ఉపాధ్యాయుల నామినేషన్లలో 1**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 11 :** మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గాల ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంగళవారం నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ముగిసింది.పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 100 మంది నామినేషన్ వేయగా 32 మంది నామినేషన్లు వివిధ కారణాల చేత ఎన్నికల రిటర్నింగ్ అధికారి తిరస్కరించారు. సరైన ఫార్మాట్ లో ఉన్న 68 మంది నామినేషన్లు ఆమోదం పొందాయి.ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 17 మంది నామినేషన్లు దాఖలు చేయగా ఒకరి నామినేషన్ తిరస్కరణకు గురైంది. 16 మంది నామినేషన్లు ఆమోదించారు. మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానాలకు ఈ నెల 3 నుండి 10 వరకు నామినేషన్లు స్వీకరించారు. మంగళవారం నామినేషన్ల పరిశీలన కలెక్టరేట్లోని ఆడిటోరియంలో నామినేషన్ వేసిన వారి సమక్షంలో నిర్వహించారు.

**నిబంధనల ప్రకారం పరిశీలన ప్రక్రియ**

**ఎన్నికల రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతి**

ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ అభ్యర్థులు నామినేషన్ల సమర్పించిన సందర్భంలో ఏవైనా లోపాలు ఉంటే గుర్తించి అభ్యర్థులకు షార్ట్ మెమోలు ఇచ్చి సరిచేసుకునేందుకు అవకాశం కల్పించామని అన్నారు. కొంతమంది ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారని తెలిపారు. నియమ నిబంధనలను అనుసరించి నామినేషన్ల పరిశీలన ప్రక్రియ జరిగిందని తెలిపారు. సరైన ఫార్మాట్లో సమర్పించని నామినేషన్లను తిరస్కరించినట్లు తెలిపారు. అభ్యర్థుల సందేహాల నివృత్తి కోసం నామినేషన్ తీసుకునే తేదీల్లో హెల్ప్ డెస్క్ ను కూడా ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. నామి నేషన్ల పరిశీలన ప్రక్రియ అనంతరం అభ్యర్థుల నుండి అభ్యంతరాలు కోరారు. తిరస్కరణపై అభ్యంతరం వ్యక్తం చేసిన వారి సందేహాలను నివృత్తి చేశారు. తిరస్కరణకు గల కారణాలను వివరంగా అభ్యర్థులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సంజయ్ రామన్, అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్, ఏవో నరేందర్, తహసిల్దార్లు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.



# జాతరోత్సవాలకు సర్వం సిద్ధం

**-ముస్తాబైన మల్లికార్జునస్వామి ఆలయం**



**చురకలు విలేకరి, మల్లాపూర్, ఫిబ్రవరి 11 :** దినదినాభివృద్ధి చెందుతూ ఆలయ చరిత్రతో భక్తుల తాకిడి పెరిగి భక్తులకు కొంగు బంగారంగా నిలుస్తున్న మల్లికార్జున స్వామి జాతరోత్సవాలకు ఆలయం ముస్తాబైంది. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని రత్నాపూర్ గ్రామ శివారు లోని మల్లన్న కొండపై మంగళవారం నుంచి 15 వరకు జాతరోత్సవాలు ఆలయాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా ఆలయాభివృద్ధి కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు ఆలయ చారిత్రాత్మక విశిష్టతతో భక్తులు ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు చేపడుతున్నారు. కాగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కల్గకుండా ఆలయ కమిటీ చైర్మన్ కుచన్ పల్లి శ్రీనివాస్ మౌళిక వసతులు కల్పించారు. విద్యుత్ దీపాలతో అందంగా ఆలయాన్ని ఆలంకరించడంతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

**ఆలయ చారిత్రాత్మక విశిష్టతతో భక్తులు పెరుగుతున్నారు**

**కుడుకల శివకుమార్, ఆలయ అర్చకుడు**

ప్రతియేటా స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెరుగుతున్నారు. ఈ ఆలయ చారిత్రాత్మక చరిత్రను, కోరిన కోర్కెలు తీర్చే మల్లన్నస్వామి జాతరోత్సవాల్లో స్వామి వారికి కల్యాణం, పల్లకిసేవలో పాల్గొనేందుకు ఇతర జిల్లాల నుంచి వస్తున్నారు. భక్తితో స్వామి కోలుస్తే కొంగుబంగారంగా నిలుస్తాడు.

## ఖబ్రస్తాన్‌లో చెత్త తొలగించి విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయండి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (రామగుండం) ఫిబ్రవరి 11 :** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లోని 21 డివిజన్లో గల ఖబ్రస్తాన్ లోని చెత్తాచెదారాన్ని తొలగించాలని మాజీ 50 నెంబర్ డివిజన్ కార్పొరేటర్ అహ్మద్ మంగళవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీకి వినతి పత్రం అందజేశారు. తాము కార్పొరేటర్ గా ఉన్న సమయంలో 2016లో కబరేస్తాన్ ప్రతి సంవత్సరం శుభ్రం చేయించి విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడం గత ఎన్ని సంవత్సరాలుగా కొనసాగుతోందని అవినీతిపత్రంలో పేర్కొన్నారు. ఈనెల 13న షబే ఏ భరత్ ఉన్నదృశ పూర్తిస్థాయిలో మరమ్మత్తు చేయాలని వినతిపత్రం సమర్పించారు. కాగా టెండర్ పిలి షబే బరాత్ వరకు పూర్తిస్థాయిలో శుభ్రం చేయించడం జరుగుతుందని అరుణ శ్రీ తెలిపారు. శుభ్రం చేయుటకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చిన అరుణశ్రీకి రామగుండం ముస్లిం మైనార్టీలు కృతజ్ఞతలు తెలిపారు.

## తహసిల్దార్‌కు ఫిర్యాదు చేసిన మాజీ సర్పంచ్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 11 :** రామగిరి మండలం లోని తహసిల్ కార్యాలయంలో ఉన్నటువంటి టిఆర్ఎస్ కు సంబంధించిన బెంచీలు ఎన్నికల కోడ్ ఉన్నదృష్ట తక్షణమే తొలగించాలని తహసిల్దార్ కు నాగేపల్లి మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య ముదిరాజ్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అలాగేఇటీవలి కాలంలో బదిలీపై మంథని (సెంటినరీ కాలనీ) జేఎన్టీయూ కళాశాలకు నూతనంగా వచ్చిన ప్రిన్సిపాల్. విష్ణువర్ధన్ జేఎన్టీయూ కాలేజీలో మర్యాదపూర్వకముగా కలిసి శాలువా తో నాగేపల్లి మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య ముదిరాజ్ సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తో మాట్లాడుతూ మంథని( సెంటినరీ కాలనీ) జేఎన్టీయూ కాలేజీకి తిరిగి మళ్ళీ వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని ప్రిన్సిపాల్ కి శుభాకాంక్షలు మా జీ సర్పంచ్ మాజీ ఎంపిటిసి తీగల సమ్మయ్య ముదిరాజ్ తెలియజేశారు.